# 6. చతుర్భుజాలు

**చతుర్భుజం :** 4 భుజాలచే ఏర్పడిన సరళ సంవృత పటాన్ని చతుర్భుజం అంటాము.

☞ ఒక చతుర్భుజంలో 4 భుజాలు, 4 కోణాలు, 4 శీర్షాలు ఉండును.

☞ ఒక చతుర్భుజంలో 4 కోణాల మొత్తం $360^0$ లేదా 4 లంబకోణాలు.

☞ చతుర్భుజంలో ఎదురెదురు శీర్షాలను కలుపు రేఖాఖండాన్ని కర్ణము అంటాము.




భుజాలు - $\overline{AB}$, $\overline{BC}$, $\overline{CD}$. $\overline{AD}$

కోణాలు - $\angle LBD, \angle ABC, \angle BCD, \angle ADC$

కర్ణాలు - $\overline{AC}$ మరియు $\overline{BC}$

**అసన్న భుజాలు :-** ప్రక్క ప్రక్క భుజాలు $AB, BC; BC, CD; CD, AD$ మరియు $AB, AD$

**అభిముఖ భుజాలు :-** (ఎదురెదురు భుజాలు) $AB, CD$ మరియు $BC, AD$

☞ చతుర్భుజంలో ఉమ్మడి శీర్షం లేని భుజాలను అభిముఖ భుజాలు అంటాం.

☞ చతుర్భుజంలో ఉమ్మడి భుజంలేని కోణాలను అభిముఖ కోణాలు $\angle A$ కి అభిముఖ కోణం $\angle C$ మరియు $\angle B$ కి అభిముఖ కోణం $\angle D$ అంటాం.




☞ ఉమ్మడి భుజం గల కోణాలను ఆసన్న కోణాలు అంటాం.

$(1)\angle A, \angle B$ $(2)\angle B, \angle C$, $(3)\angle C, \angle D$, $(4)\angle A, \angle D$

**కుంభాకార చతుర్భుజం :**

చతుర్భుజంలో అంతరంగా ఉన్న బిందువులను కలిపే రేఖాఖండాలన్నీ అంతరంలో ఉంటే దాన్ని కుంభాకార చతుర్భుజి అంటాం.




**పుటాకార చతుర్భుజం :**

చతుర్భుజంలో అంతరంగా ఉన్న బిందువులను కలుపు రేఖాఖండాలన్నీ చతుర్భుజానికి దాని అంతరంలో లేకుంటే అది "పుటాకార చతుర్భుజం"

చతుర్భుజాల రకాలు :-




**1. ట్రెపీజియం (సమలంబ చతుర్భుజం)**

☞ ఒక జత సమాంతర భుజాలు ఉండే చతుర్భుజాన్ని సమలంబ చతుర్భుజం అంటాం.

☞ ట్రెపీజియంలో ఆసన్న కోణాలు సంపూరకాలు అనగా వాని మొత్తం $180^0$.

$\angle A + \angle D = 180^0, \angle B + \angle C = 180^0$

☞ బాణం గుర్తులు సమాంతర రేఖలను సూచిస్తాయి. పటంలో $\overline{AB} \| \overline{DC}$

**2. సమాంతర చతుర్భుజం:**

చతుర్భుజంలో రెండు జతల అభిముఖ భుజాల సమాంతరంగా ఉంటే అది సమాంతర చతుర్భుజం అవుతుంది.



పటంలో $\overline{AB} \parallel \overline{CD}$ మరియు $BC \parallel AD$ కనుక $ABCD$ సమాంతర చతుర్భుజం

**ధర్మాలు :-**

(1) ఎదురెదురు భుజాలు సమానం $AB = CD, BC = AD$

(2) ఎదురెదురు కోణాలు సమానం $\angle A = \angle C$ మరియు $\angle B = \angle D$

(3) ఆసన్న కోణాల మొత్తం $180^0$ అనగా $\angle A + \angle B = 180^0, \angle B + \angle C = 180^0$

(4) కర్ణాలు పరస్పరం సమద్విఖండన చేసుకుంటాయి. $OA = OC, OB = OD$




**3. గాలిపటం (KITE):**

సమాన కొలతు ఉండే భుజాల జతలు రెండు వేర్వేరు గాను,

ఆసన్న భుజాలుగాను ఉంటే అది గాలి పటంలో $AB = AD, BC = DC$




**7. గాలిపటం ధర్మాలు :**

1. కర్ణాలు పరస్పరం లంబంగా ఉండును.
2. కర్ణాలు సమాన కొలతల్లో ఉండవు.
3. కర్ణాలు పరస్పరం లంబంగా ఉంటాయి.

**4. రాంబస్ (సమ చతుర్భుజం)**

చతుర్భుజంలో అన్ని భుజాలు సమానంగా ఉంటే అది రాంబస్ అగును. పటంలో $AB = BC = CD = AD$

☞ సమచతుర్భుజంలో 4 భుజాలు సమానంగా ఉంటూ సమాంతర చతుర్భుజం యొక్క అన్ని ధర్మాలను కలిగి ఉండును.

(1) $\angle A = \angle C, \angle B = \angle D$ (2) $\angle A + B = 180^0, \angle C + \angle D = 180^0$

(3) కర్ణాలు పరస్పరం లంబ సమద్విఖండన చేసుకుంటాయి.

**5. దీర్ఘచతురస్రం**

ఒక కోణం లంబకోణంగా గల సమాంతర చతుర్భుజమే దీర్ఘచతురస్రం, దీర్ఘచతురస్రంలో

1. ఎదురెదురు భుజాలు సమానం $AB = CD, BC = AD$
2. ప్రతికోణం $90^0 \to \angle A = B = \angle C = \angle D = 90^0$




**6. చతురస్రం**

అసన్న భుజాలు సమానంగా గల దీర్ఘచతురస్రాన్ని చతురస్రం అంటాము. చతురస్రంలో

1. అన్ని భుజాలు పొడవులు సమానం $AB = BC = CD = AD$
2. అన్ని కోణాలు లంబకోణాలు $\angle A = B = \angle C = \angle D = 90^0$
3. కర్ణాలు సమానం మరియు లంబ సమద్విఖండన చేసుకుంటాయి.




$AC = BD, OA = OC, OB = OD, \overline{AC} \perp \overline{BD}$

**ఉదాహరణలు**

1. చతుర్భుజంలో కోణాల నిష్పత్తి 3:4:5:6 అయిన కోణాలు కనుగొనుము.

సాధన: చతుర్భుజంలో కోణాల నిష్పత్తి = 3:4:5:6

నిష్పత్తి పదం $x$ అయిన కోణాలు $= 3x, 4x, 5x, 6x$

4 కోణాల మొత్తం $360^0$ కనుక $3x+4x+5x+6x=360^0$

$18x = 360^0$     1వ కోణం $= 3x = 3x20 = 60^0$

$x = \frac{360^0}{18}$     2వ కోణం $= 4x = 4x20 = 80^0$

$x = 20^0$     3వ కోణం $= 5x = 5x20 = 100^0$

4వ కోణం $= 6x20 = 120^0$

2. ఒక చతుర్భుజంలో రెండు కోణాలు $80^0$, $120^0$ మరియు మిగిలిన రెండు కోణాలు సమానం అయిన వాటిని కనుగొనుము.




సాధన: చతుర్భుజంలో రెండు కోణాలు $80^0, 120^0$

4 కోణాల మొత్తం $360^0$ కనుక $\angle A + \angle B + \angle C + \angle D = 180^0$

$80 + 120 + x + x = 360^0$

$200 + 2x = 360^0$

$2x = 360 - 200 = 160$

$x = \frac{160}{2} = 80^0$

మిగిలిన రెండు కోణాలు (సమానం) $80^0$, $80^0$.

3. ఒక సమాంతర చతుర్భుజంలో ఒక కోణం $70^0$ అయిన మిగిలిన సమాంతర చతుర్భుజంలో ఎదురెదురు కోణాలు కనుగొనుము.




సాధన: కోణాలు సమానం కనుక $\angle A = \angle C = 70^0$

ఆసన్న కోణాలు మొత్తం $180^0$

$\angle A + \angle B = 180^0$

$70 + \angle B = 180^0$     $\angle B, \angle D$ లు అభిముఖ కోణాలు కనుక సమానం

$\angle B = 180^0 - 70^0 = 110^0$     $\angle B = \angle D = 110^0$

4. $HELP$ అను సమాంతర చతుర్భుజంలో $'O'$ కర్ణాల ఖండన బిందువు $OE = 4cm$, $HL$ అనునది $PE$ కన్న 5సెం.మీ. ఎక్కువ అయిన $OH$ కనుగొనుము.




సాధన: $HELP$ ఒక సమాంతర చతుర్భుజం $OE$ = 4సెం.మీ

$PE = x$ అయిన $HL = x+5$

సమాంతర చతుర్భుజంలో కర్ణాలు సమద్విఖండన చేసుకుంటాయి. కనుక $OE = OP =$ = 4సెం.మీ., ఆలాగే $PE = OE + OP = 4+4 =$ 8 సెం.మీ $HL = PE + 5$ కనుక $HL = 8+5 =$ 13 సెం.మీ. $OH$ అనునది $HL$ లో సగం ఉండును.

$$OH = \frac{HL}{2} = \frac{13}{2}$$

$OH = 6.5$ సెం.మీ.

5. $ABCD$ ట్రెపీజియంలో $\overline{AB} \parallel \overline{DC}, \angle A = 50^0, \angle B = 70^0$ అయిన $\angle C, \angle D$ ఎంత ?

సాధన: $ABCD$ ట్రెపీజియంలో $\overline{AB} \| \overline{DC}$, $AD$ తిర్యగ్రేఖ, తిర్యగ్రేఖ ఒకే వైపు అంతర కోణాలు మొత్తం $180^0$.

కనుక $\angle A + \angle D = 180^0$ చతుర్భుజంలో 4 కోణాల మొత్తం $=360^0$

$50 + \angle D = 180^0$ కనుక $\angle A + \angle B + \angle C + \angle D = 360^0$

$\angle D = 180^0 - 50^0$ $50 + 70 + \angle C + 130 = 360$

$\angle D = 130^0$ $250 + \angle C + 360^0$

$\angle C = 360^0 - 250^0 = 110^0$




6. సమాంతర చతుర్భుజంలో రెండు ఆసన్న కోణాల నిష్పత్తి 3:2 అయిన కోణాలు కనుగొనుము.

సాధన: సమాంతర చతుర్భుజంలో ఆసన్న కోణాల నిష్పత్తి = 3:2

నిష్పత్తి పదం $x$ అయిన ఆసన్న కోణాలు $3x, 2x$ అగును.

ఆసన్న కోణాల మొత్తం $180^0$ కనుక $\angle A + \angle B = 180^0$




$2x + 3x = 18$ $\angle A = \angle C = 2x = 2 \times 36 = 72^0$

$5x = 180$ $\angle B = \angle D = 3x = 3 \times 36 = 108^0$

$$x = \frac{180}{5}$$

$x = 36^0$

7. ఒక చతుర్భుజ కోణాలు వరుసగా $x^0,(x+10)^0,(x+20)^0,(x+30)^0$ అయిన విలువ కనుగొనుము.

సాధన: చతుర్భుజ కోణాలు $x^0\,(x+10)^0\,(x+20)^0\,(x+30)^0$ O

4 కోణాలు మొత్తం $=360^0$

$x+x+10+x+20+x+30=360^0$

$4x+60=360$

$4x=360-60$

$4x=300$

$x=\frac{300}{4}$ $x=75^0$

1వ కోణం $=75^0$

2వ కోణం $=75+10=85^0$

3వ కోణం $=75+20=95^0$

4వ కోణం $=75+30=105^0$

8. $ABCD$ దీర్ఘచతుతరస్రంలో $AO=3x+1, BO=2x+4$ అయిన $x$ ఎంత ?

దీర్ఘచతురస్రంలో కర్ణాలు సమానం కనుక

$AC=BC$ $\Rightarrow \frac{1}{2}AC=\frac{1}{2}BD$




$\Rightarrow AO=BO$

$3x+1=2x+4$

$3x-2x=4-1$

$x=3$

# Level-1

1. ఒక చతుర్భుజంలో కర్ణాలు ఎలా ఖండించుకుంటే అది కుంభాకార చతుర్భుజం అగును? ( )

ఎ) అంతరంగా బి) బాహ్యంగా సి) 1 మరియు 2 డి) ఏదీకాదు

2. చతుర్భుజంలో 3 కోణాలు $55^0$, $65^0$ మరియు $105^0$ అయిన 4వ కోణం ( )

ఎ) $55^0$ బి) $65^0$ సి) $105^0$ డి) $135^0$

3. ఒక చతుర్భుజంలో 4 కోణాలు సమానం అయిన ఒక్కొక్క కోణం ( )

ఎ) $60^0$ బి) $75^0$ సి) $90^0$ డి) $110^0$

4. చతుర్భుజంలో కోణాల నిష్పత్తి 2:3:4:6 అయిన4 కోణాలు ( )

ఎ) $60^0,80^0,100^0,120^0$ బి) $48^0,72^0,96^0,144^0$

సి) $62^0,84^0,96^0,120^0$ డి) $54^0,81^0,108^0,162^0$

5. ఒక చతుర్భుజంలో కోణాలు $x^0,(x-10)^0(x+30)^0(2x)^0$ అయిన $x$ విలువ ( )

ఎ) $60^0$ బి) $67^0$ సి) $68^0$ డి) $69^0$

6. ఒక చతురస్రం అనునది ( )

ఎ) సమాంతర చతుర్భుజం బి) ట్రెపీజియం

సి) దీర్ఘచతురస్రం డి) పైవన్నీ

7. సమాంతర చతుర్భుజంలో ఆసన్న కోణాలు $x^0$ మరియు $(2x+30)^0$ అయిన మిగిలిన కోణాలు ( )

ఎ) $60^0,120^0$ బి) $45^0,135^0$ సి) $50^0,130^0$ డి) $55^0,125^0$

8. $ABCD$ సమాంతర చతుర్భుజంలో కర్ణాలు $AC,BD$లు '$O$' వద్ద ఖండించుకొనుచున్నవి $AO=$ 5సెం.మీ, అయిన $AC=$ .... ( )

ఎ) 5 సెం.మీ బి) 10 సెం.మీ సి) 7.5 సెం.మీ డి) కనుగొనలేము.

9. $ABCD$ ట్రెపీజియంలో $\overline{AB}\parallel\overline{DC},\angle D=80^0$ అయిన $\angle A=$ ( )

ఎ) $80^0$ బి) $40^0$ సి) $120^0$ డి) $100^0$

10. $ABCD$ సమాంతర చతుర్భుజంలో $\angle A = 50^0$ అయిన $\angle B, \angle C, \angle D$ లు వరుసగా( )

ఎ) $130^0, 50^0, 130^0$ బి) $150^0, 130^0, 130^0$

సి) $130^0, 130^0, 50^0$ డి) $130^0, 50^0, 50^0$

11. $ABCD$ సమాంతర చతుర్భుజంలో $\angle B = 40^0$ అయిన $\angle C =$ ( )

ఎ) $40^0$ బి) $140^0$ సి) $80^0$ డి) $90^0$

12. $ABCD$ ట్రెపీజియంలో $\angle A = \angle B = 30^0$ అయిన $, \angle C, \angle D$ లు వరుసగా ( )

ఎ) $150^0, 150^0$ బి) $150^0, 30^0$ సి) $30^0, 150^0$ డి) $30^0, 30^0$

13. ఒక సమాంతర చతుర్భుజంలో రెండు ఆసన్న కోణాలు 3:2 నిష్పత్తిలో ఉంటే ఆ కోణాలు ( )

ఎ) $135^0, 90^0$ బి) $60^0, 40^0$ సి) $108^0, 72^0$ డి) $100^0, 80^0$

14. సమాంతర చతుర్భుజ ఆసన్న భుజాలు 14సెం.మీ, 12 సెం.మీ, అయిన చుట్టు కొలత ( )

ఎ) 26 సెం.మీ బి) 84 సెం.మీ సి) 168 సెం.మీ డి) 52 సెం.మీ

15. ట్రెపీజియంలో కోణాల మొత్తం ( )

ఎ) $360^0$ బి) $270^0$ సి) $180^0$ డి) $720^0$

16. రాంబస్ యొక్క భుజం 5సెం.మీ అయిన చుట్టు కొలత ( )

ఎ) 25 సెం.మీ బి) 10 సెం.మీ సి) 20 సెం.మీ డి) 30 సెం.మీ

17. క్రింది వానిలో రాంబస్ లక్షణం కానిది ఏది ? ( )

ఎ) ఎదుటి భుజాలు సమాంతరం బి) ఎదురెదురు భుజాలు సమానం

సి) కర్ణాల పొడవులు సమానం డి) కర్ణాలు సమద్విఖండన చేసుకుంటాయి

18. $ABCD$ రాంబస్‌లో కర్ణాలు $\overline{AC}$, $\overline{BD}$,లు 0 వద్ద ఖండిచుకున్న ( )
$OC =$ 2.5 సెం.మీ, $OB =$ 1.6 సెం.మీ అయిన $BD =$




ఎ) 5సెం.మీ బి) 3.2 సెం.మీ

సి) 1.6 సెం.మీ డి) 4.1 సెం.మీ

19. *ABCD* రాంబస్ కర్ణాలు *O* వద్ద ఖండించుకున్న $\angle AOB =$ ( )

ఎ) $450^0$ బి) $60^0$ సి) $90^0$ డి) $60^0$

20. సమాంతర చతుర్భుజంలో ఒక కోణం $100^0$ అయిన ఆసన్నకోణం ( )

ఎ) $100^0$ బి) $90^0$ సి) $80^0$ డి) $60^0$

21. *ABCD* చతురస్రంలో *AC* కర్ణము అయిన $\angle BAC$ విలువ ( )

ఎ) $90^0$ బి) $45^0$ సి) $60^0$ డి) $80^0$

22. ఒక చతుర్భుజంలో 4 కోణాలు సమానం అయిన ఒక్కొక్క దాని విలువ ( )

ఎ) $180^0$ బి) $90^0$ సి) $120^0$ డి) $360^0$

23. ఈ క్రింది వానిని జతపరచుము. ( )

1)  ( ) ఎ)చతురస్రం

2)  ( ) బి) సమాంతర చతుర్భుజం

3)  ( ) సి) ట్రెపీజియం

4)  ( ) డి) దీర్ఘచతురస్రం

ఎ) ఎ, సి, డి, బి బి) సి, బి, ఎ, డి

సి) ఎ, సి, బి, డి డి) సి, ఎ, బి, డి

24. *ABCD* సమాంతర చతుర్భుజం అయిన $x, y$ లు ఎంత ? ( )




ఎ) $20^0, 60^0$ బి) $40^0, 60^0$

సి) $30^0, 70^0$ డి) ఏదీకాదు

25. క్రింది వానిని జతపరుచుము. ( )

1) చతురస్రం చుట్టుకొలత 80 సెం.మీ అయిన భుజం ( )ఎ) 32 సెం.మీ

2) రాంబస్ భుజం 8 సెం.మీ అయిన చుట్టు కొలత ( )బి) సమానం

3) దీర్ఘచతురస్ర కర్ణాలు ( ) సి) 20 సెం.మీ

4) చతుర్భుజంలో కోణాల సంఖ్య ( ) డి) 4

ఎ) సి, ఎ, బి, డి బి) డి, బి, ఎ, సి

సి) ఎ, సి, డి, బి డి) బి, డి, సి, ఎ

26. జతపరచండి. ( )

1) దీర్ఘచతురస్రంలో ప్రతికోణం ( ) ఎ) సమానం

2) సమాంతర చతుర్భుజ ఎదురెదురు కోణాలు( ) బి) $360^0$

3) చతుర్భుజంలో కోణాల మొత్తం ( ) సి) $90^0$

4) చతురస్ర చుట్టుకొలత ( ) డి) $4a$

ఎ) ఎ, సి, డి, బి బి) సి, ఎ, బి, డి

సి) ఎ, డి, బి, సి డి) సి, డి, ఎ, బి

27. సరైన వాటిని జతపచుము ( )

1) $AB = BC = CD = AD$ ( ) ఎ) దీర్ఘచతురస్రం

2) $AB \parallel CD$ ( ) బి) రాంబస్

3) $AB = CD, BC = AD \& AC = BD$ ( ) సి) ట్రెపీజియం

4) $AB = BC = CD = DA \& AC = BD$ ( ) డి) చతురస్రం

ఎ) ఎ, సి, డి, బి బి) సి, డి, బి, ఎ

సి) బి, సి, ఎ, డి డి) డి, బి, ఎ, సి

28. చతుర్భుజంలో $\angle A + \angle C = 200^0$ అయిన $\angle B + \angle D =$ ( )

ఎ) $200^0$ బి) $160^0$ సి) $180^0$ డి) $360^0$

29. $ABCD$ సమాంతర చతుర్భుజం అయిన $\angle A + \angle D =$ ( )

ఎ) $90^0$ బి) $180^0$ సి) $360^0$ డి) $270^0$

30. చతుర్భుజంలో బాహ్యకోణాల మొత్తం లంబకోణాల్లో .... ( )

ఎ) 1 బి) 2 సి) 3 డి) 4

31. కర్ణాలు పసస్పరం లంబ సమద్విఖండన చేసుకొంటూ సమానంగా గల చతుర్భుజం( )

ఎ) సమాంతర చతుర్భుజం బి) రాంబస్

సి) చతురస్రం　　　　　డి) దీర్ఘచతురస్రం

32. $ABCD$ చతుర్భుజంలో $\angle D = 120^0$ మరియు $\angle A = \angle B = \angle C$ అయిన $\angle A =$ (　　)

ఎ) $80^0$　　బి) $100^0$　　సి) $50^0$　　డి) $40^0$

33. చతుర్భుజంలో రెండు కోణాలు $75^0$, 3వకోణం $100^0$ అయిన 4వ కోణం (　　)

ఎ) $100^0$　　బి) $75^0$　　సి) $110^0$　　డి) $105^0$

34. $ABCD$ రాంబస్‌లో $\angle CBA = 40^0$ అయిన మిగిలిన కోణాలు వరుసగా (　　)

ఎ) $40^0, 40^0, 140^0$　　బి) $140^0, 140^0, 40^0$

సి) $140^0, 40^0, 140^0$　　డి) $140^0, 40^0, 40^0$

35. దీర్ఘచతురస్రం ఆసన్నకోణాలు $x^0, (2x+30)^0$ అయిన $x$ ఎంత ? (　　)

ఎ)$130^0$　　బి) $50^0$　　సి) $40^0$　　డి) $100^0$

36. $BASE$ దీర్ఘచతురస్రంలో $OB = 5x+1, OE = 2x+4$ అయిన $x$? (　　)

ఎ) 1　　బి) 3　　సి) 4　　డి) 2

37. రెండు ఆసన్న భుజాలు సమానంగా ఉండే సమాంతర చతుర్భుజం (　　)

ఎ) దీర్ఘచతురస్రం　బి) ట్రెపీజియం　సి) రాంబస్　డి)కైట్

38. ఒక కోణం $90^0$, రెండు ఆసన్న భూజాలు సమానంగా ఉండే సమాంతర చతుర్భుజం( )

ఎ) దీర్ఘచతురస్రం　బి) రాంబస్　సి) ట్రెపీజియం　డి) చతురస్రం

39. ట్రెపీజియం $ABCD$లో $AB \parallel DC, \angle D = x^0$ అయిన $\angle A =$ (　　)

ఎ) $180 - x^0$　　బి) $180 + x^0$　　సి) $90 - x^0$　　డి) $90 + x^0$

40. సమాంతర చతుర్భుజంలో కర్ణము దాన్ని........ త్రిభుజాలుగా విభజించును (　　)

1) అనురూప　బి) సర్వసమాన　సి) సరూప　డి) సమబాహు

41. $ABCD$ సమాంతర చతుర్భుజంలో కర్ణాలు $AC, BD$లు $O$ వద్ద ఖండించుకుని (　　)
$AO = 5$సెం.మీ అయిన $AC =$ ....

ఎ) 12 సెం.మీ.　బి) 5 సెం.మీ　సి) 6 సెం.మీ　డి) 10 సెం.మీ

42. సమ చతుర్భుజం $ABCD$లో కర్ణాలు $O$ వద్ద ఖండించుకుంటే $\angle AOB =$ (　　)

ఎ) $70^0$　　బి) $100^0$　　సి) $90^0$　　డి) $180^0$

43. $ABCD$ సమాంతర చతుర్భుజం అయితే $\angle A - \angle C =$ .... ( )

ఎ) $90^0$ బి) $0^0$ సి) $180^0$ డి) $360^0$

44. దీర్ఘచతురస్రంలో కర్ణం $AC =$ 10 సెం.మీ అయిన $BD =$ ....... ( )

ఎ) 10 సెం.మీ బి) 5 సెం.మీ సి) 50 సెం.మీ డి) 8 సెం.మీ

45. $ABCD$ చతురస్రంలో $\overline{AC}$ కర్ణం అయిన $\angle BAC =$ ....... ( )

ఎ) $90^0$ బి) $45^0$ సి) $180^0$ డి) $30^0$

## Level-2

1. ఒక చతుర్భుజంలో, రెండు కోణాలు లంబకోణాలు, మిగిలిన కోణాలు 1:2 నిష్పత్తిలో ఉన్న ఆ కోణాలు ఎంత ? ( )

ఎ) $60^0, 100^0$ బి) $60^0, 120^0$ సి) $45^0, 90^0$ డి) $55^0, 110^0$

2. ఒక చతుర్భుజంలో రెండు కోణాలు సంపూరకాలు, మిగిలినవి 4:5 నిష్పత్తిలో ఉన్న ఆ కోణాలు ( )

ఎ) $100^0, 120^0$ బి) $150^0, 100^0$ సి) $100^0, 100^0$ డి) $80^0, 100^0$

3. పటంలో $x$ విలువ ఎంత ? ( )

ఎ) $20^0$ బి) $40^0$ సి) $30^0$ డి) $350^0$

4. సమాంతర చతుర్భుజంలో ఒక కోణం $90^0$ అయిన మిగిలిన కోణాలు ( )

ఎ) $90^0, 90^0, 90^0$ బి) $70^0, 120^0, 80^0$ సి) $80^0, 80^0, 110^0$ డి) $90^0, 90^0, 180^0$

5. సమాంతర చతుర్భుజంలో $\angle A = 50^0$ అయిన $\angle D = ?$ ( )

ఎ) $50^0$ బి) $100^0$ సి) $90^0$ డి) $130^0$

6. పటములో $PQRS$ సమాంతర చతుర్భుజం అయిన $\angle x$ ఎంత ? ( )

ఎ) $40^0$ బి) $50^0$ సి) $45^0$ డి) $60^0$

7. $ABCD$ సమాంతర చతుర్భుజంలో $\angle C, \angle D$ లు ( )

ఎ) $120^0, 60^0$ బి) $120^0, 120^0$ సి) $60^0, 120^0$ డి) $60^0, 60^0$

8. $ABCD$ సమాంతర చతుర్భుజంలో $\angle ADC = \cdots$ ( )

ఎ) $55^0$ బి) $110^0$ సి) $70^0$ డి) $100^0$

9. $PQRS$ సమాంతర చతుర్భుజంలో $x + y$ ఎంత ? ( )

ఎ) $106^0$ బి) $53^0$ సి) $74^0$ డి) $180^0$

10. $PQRS$ దీర్ఘచతురస్రంలో $PR + QS =$ ( )

ఎ) 13 సెం.మీ బి) 17 సెం.మీ సి) 12 సెం.మీ డి) 26 సెం.మీ

11. $MNOP$ సమాంతర చతుర్భుజంలో $x + y = ....$ ( )

ఎ) $140^0$ బి) $105^0$ సి) $100^0$ డి) $120^0$

12. $PQRS$ రాంబస్‌లో కర్ణాల పొడవుల మొత్తం ( )

ఎ) 110 సెం.మీ బి) 62 సెం.మీ సి) 60 సెం.మీ డి) 100 సెం.మీ

13. $ABCD$ వ రాంబస్ చుట్టుకొలత ఎంత ? ( )

ఎ) 14 సెం.మీ బి) 10 సెం.మీ సి) 20 సెం.మీ డి) 25 సెం.మీ

14. చతుర్భుజి కోణాల నిష్పత్తి 3:5:9:13 అయిన పెద్ద కోణం ..... ( )

ఎ) $156^0$ బి) $100^0$ సి) $120^0$ డి) $110^0$

15. చతుర్భుజంలో ఒక కోణం $100^0$ మిగిలిన 3 కోణాల నిష్పత్తి 1:5:7 ( )

ఎ) $100^0, 20^0, 140^0$ బి) $100^0, 100^0, 100^0$

సి) $140^0, 100^0, 20^0$ డి) $20^0, 100^0, 140^0$

16. పటంలో $AD = CD, AB = BC$ అయిన లు ( )

ఎ) $60^0, 60^0$ బి) $130^0, 130^0$ సి) $60^0, 130^0$ డి) $100^0, 160^0$

17. $ABCD$ రాంబస్‌లో $\angle B + \angle C =$ ( )

ఎ) $90^0$ బి) $150^0$ సి) $120^0$ డి) $180^0$

18. $ABCD$ దీర్ఘచతురస్రంలో $\angle BAC = 57^0$ అయిన $\angle DBC =$ ( )

ఎ) $33^0$ బి) $40^0$ సి) $57^0$ డి) $110^0$

19. సమాంతర చతుర్భుజ చుట్టుకొలత 128మీ అయిన $x$? ( )

ఎ) 100మీ బి) 16 మీ సి) 8 మీ డి) 12 మీ

20. $ABCD$ సమాంతర చతుర్భుజంలో $\angle B + \angle D = \cdots$ ( )

ఎ) $180^0$ బి) $120^0$ సి) $300^0$ డి) $200^0$

21. $ABCD$ సమాంతర చతుర్భుంలో $x, y$ ఎంత ? ( )

ఎ) 6,7 బి) 5,7 సి) 7,8 డి) 6,5

22. సమాంతర చతుర్భుజ చుట్టుకొలత 14.6సెం.మీ. పొడవాటి భుజం 4.8సెంమీ ( ) అయిన చిన్న భుజం ఎంత ?

ఎ) 2.3సెం.మీ బి) 2.5సెం.మీ సి) 3.3సెం.మీ డి) 3.5సెం.మీ

23. క్రింది వానిలో కర్ణాలు లంబ సమద్విఖండన దేనిలో ఉండును. ( )

ఎ) చతురస్రం బి) కైట్ సి) ట్రెపీజియం డి) చతుర్భుజం

24. క్రింది చతుర్భుజాల్లో అన్ని కోణాలు సమానంగా ఉండునది ( )

ఎ) దీర్ఘచతురస్రం బి) కైట్ సి) ట్రెపీజియం డి) రాంబస్

25. క్రింది వానిలో కర్ణాల పరస్పరం లంబంగా ఉండేది ( )

ఎ) సమాంతర చతుర్భుజం బి) కైట్

సి) ట్రెపీజియం డి) దీర్ఘచతురస్రం

26. క్రింది వానిలో ఇచ్చిన నియమాలు సంతృప్తి పరచేది ( )

→ అన్ని భుజాలు సమానం

→ అన్ని కోణాలు లంబాలు

→ ఎదురెదురు భుజాలు సమాంతరం

ఎ) సమాంతర చతుర్భుజం బి) ట్రెపీజియం

సి) చతురస్రం డి) రాంబస్

27. రెండు జతల ఆసన్న భుజాలు సమానంగా గల చతుర్భుజం ( )

ఎ) 

బి) 

సి) 

డి) 


28. క్రింది వానిలో ఒక జత ఎదుటి భుజాలు సమాంతరంగా గలది ( )

ఎ) 

బి) 

సి) 

డి) 


29. అన్ని భుజాలు సమానం, అన్ని కోణాలు లంబాలు, ఎదురెదురు బుజాలు సమాంతరం ( )

ఎ) 

బి) 

సి) 

డి) 


30. క్రింది వానిలో ట్రెపీజియంను సూచించు నియమం ఏది ? ( )

ఎ) ఒక జత ఎదుటి భుజాలు సమానం

బి) కర్ణాలు సమద్విఖండన చేసుకుంటాయి

సి) కర్ణాలు లంబసమద్విఖండన చేసుకుంటాయి

డి) కర్ణాలు సమానం

31. క్రింది వానిలో సమాంతర చతుర్భుజ ధర్మం ఏది ? ( )

ఎ) ఎదురెదురు భుజాలు సమాంతరాలు

బి) కర్ణాలు లంబ సమద్విఖండన చేసుకుంటాయి

సి) కర్ణాలు లంబంగా ఉంటాయి.

డి) అన్ని కోణాలు సమానం

32. ఒక చతుర్భుజంలో గరిష్ఠంగా ఉండు అధిక కోణాల సంఖ్య ( )

ఎ) 1 బి) 2 సి) 3 డి) 4

33. సమాంతర చతుర్భుజ రెండు ఆసన్న కోణాలు $(5x-5)^0, (10x+35)^0$ అయిన వాటి నిష్పత్తి ( )

ఎ) 1:3 బి) 2:3 సి) 1:4 డి) 1:2

34. సమాంతర చతుర్భుజంలో ఆసన్న కోణాల మొత్తం ( )

ఎ) $120^0$ బి) $180^0$ సి) $360^0$ డి) $90^0$

35. సమాంతర చతుర్భుజ ఆసన్నకోణాల నిష్పత్తి 2:3 అయిన ఆ కోణాలు ( )

ఎ) $72^0, 108^0$ బి) $36^0, 54^0$ సి) $80^0, 120^0$ డి) $96^0, 144^0$

36. పటంలో $ABCD, BDCE$ లు ఒకే భూమి $DC$ లుగా గల సమాంతర చతుర్భుజాలు( )
మరియు అయిన $\overline{CB} \perp \overline{DC}$ అయిన $\lfloor BEC$




ఎ) $60^0$ బి) $30^0$
సి) $150^0$ డి) $120^0$

37. ఒక సమాంతర చతుర్భుజంలో ఆసన్న భుజాలు సమానం అయిన అది ( )
ఎ) దీర్ఘచతురస్రం బి) ట్రెపీజియం సి) రాంబస్ డి) చతుర్భుజం

38. క్రిందివానిలో చతుర్భుజ అంతర కోణాలు కాగలవి ( )
ఎ) $140^0, 40^0, 20^0, 160^0$ బి) $270^0, 150^0, 30^0, 20^0$
సి) $40^0, 70^0, 90^0, 60^0$ డి) $40^0, 70^0, 90^0, 60^0$

39. $ABCD$ ట్రెపీజియంలో $\lfloor D =$ ( )




ఎ) $55^0$ బి) $115^0$
సి) $135^0$ డి) $125^0$

40. ఒక చతుర్భుజంలో 3 అల్పకోణాలు ఒక్కొక్కటి $80^0$ అయిన 4వ కోణం ( )
ఎ) $150^0$ $120^0$ సి) $105^0$ డి) $140^0$

41. సమాంతర చతుర్భుజ రెండు ఆసన్న కోణాలు 1:5 నిష్పత్తిలో ఉంటే అన్ని కోణాలు( )
ఎ) $30^0, 150^0, 30^0, 150^0$ బి) $85^0, 95^0, 85^0, 95^0$
సి) $45^0, 135^0, 45^0, 135^0$ డి) $30^0, 180^0, 30^0, 180^0$

42. ఒక సమాంతర చతుర్భుజంలో $QR = 6$ సెం.మీ, $PQ = 4$ సెం.మీ, $\lfloor PQR = 90^0$ ( )
అయిన అది
ఎ) చతురస్రం బి) దీర్ఘ చతురస్రం సి) రాంబస్ డి) ట్రెపీజియం

43. చతుర్భుజ కోణాలు 1:3:7:9 నిష్పత్తిలో ఉంటే అది ( )
ఎ) సమాంతర చతుర్భుజం బి) రాంబస్
సి) ట్రెపీజియం డి) ఏదీకాదు

44. ట్రెపీజియం $PQRS$ లో $PQ \parallel SR$ మరియు $\lfloor P = 130^0, \lfloor Q = 110^0$ అయిన $\lfloor R =$ ( )
ఎ) $70^0$ బి) $50^0$ సి) $65^0$ డి) $55^0$

45. చతుర్భుజ కర్ణాలు కోణాలను సమద్విఖండన చేసిన అది ( )
ఎ) కైట్ బి) సమాంతర చతర్భుజం
సి) రాంబస్ డి) దీర్ఘచతురస్రం

46. ఒక సమాంతర చతుర్భుజ నిర్మాణానికి కావలసిన స్వతంత్ర కొలతలు ( )
ఎ) 2 బి) 3 సి) 4 డి) 5

47. దీర్ఘచతురస్ర నిర్మాణానికి కావలసిన స్వతంత్ర కొలతలు ( )

ఎ) 4  బి) 3  సి) 2  డి) 1

48. $BEST$ అను రాంబస్‌లో $y - x$ ఎంత ( )




ఎ) $40^0$  బి) $50^0$

సి) $20^0$  డి) $10^0$

49. క్రింది వానిలో బహుభుజి అయ్యే సంవృత్త పటం ఏది ? ( )

ఎ)   బి)   సి)   డి) 

50. $PQRS$ చతురస్రంలో $PR, SQ$ లు వద్ద ఖండించుకున్న $\angle POQ = \ldots$ ( )

ఎ) లంబకోణం  బి) సరళకోణం  సి) పరావర్తన కోణం డి) సంపూర్ణకోణం

51. ఒక చతుర్భుజం నిర్మించాలంటే 3 భుజాలు, ఎన్ని కోణాలు తెలియాలి ( )

ఎ) 1  బి) 2  సి) 3  డి) 4

52. ఒక సమాంతర చతుర్భుజం రాంబస్ అవ్వాలంటే ఎన్ని భుజాలు సమానం కావాలి( )

ఎ) ఒకటి  బి) రెండు  సి) మూడు  డి) అన్నీ

53. ఒక చతుర్భుజంలో కర్ణాలు కేవలం సమద్విఖండన చేసుకుంటే అది ( )

ఎ) చతురస్రం  బి) సమాంతర చతుర్భుజం

సి) రాంబస్  డి) ట్రెపీజియం

54. ఆసన్న భుజాలు సమానంగా గల దీర్ఘచతురస్రం ( )

ఎ) సమాంతర చతుర్భుజం  బి) రాంబస్

సి) ట్రెపీజియం  డి) చతురస్రం

55. దీర్ఘచతురస్రంలో కర్ణాలు ( )

ఎ) సమద్విఖండన చేసుకుంటాయి  బి) లంబసమద్విఖండన చేసుకుంటాయి.

సి) సమానం మరియు సమద్విఖండన చేసుకుంటాయి

డి) సమానం, లంబ సమద్విఖండన చేసుకుంటాయి

56. ఒక చతుర్భుజంలో ఒక కర్ణం మాత్రమే సమద్విఖండన చేసుకున్న అది ( )

ఎ) ట్రెపీజియం  బి) రాంబస్  సి) కైట్  డి) చతురస్రం

57. ఒక బహుభుజి బాహ్యకోణాల మొత్తం, అంతర కోణాల మొత్తం ( )
సమానం అయిన అది

ఎ) త్రిభుజం  బి) చతుర్భుజం  సి) పంచభుజి  డి) షడ్భుజి

58. 4 రేఖాఖండాలచే ఏర్పడు పటం చతుర్భుజం అవ్వాలంటే అది .. కావలెను ( )

ఎ) సరళపటం  బి) సంవృత పటం సి) ఎ మరియు బి డి) ఏదీకాదు

59. ఒక చతుర్భుజంలో 4 భుజాలు సమానం అయిన అది ( )

ఎ) ట్రెపీజియం  బి) దీర్ఘచతురస్రం  సి) చతురస్రం  డి) రాంబస్

## Level-3

1. $ABCD$ చతుర్భుజంలో $O$ ఒక బిందువు అయిన ( )

ఎ) $OB+OD=OC+OA$ బి) $OB^2+OA^2=OC^2+OD^2$

సి) $OB.OD=OC.OA$ డి) $OB^2+OD^2=OC^2+OA^2$

2. $ABCD$ చతుర్భుజంలో $\overline{AB}\parallel\overline{CD}$ అయిన $AC^2+BD^2$ విలువ ( )

ఎ) $BC^2+AD^2+2AB.CD$ బి) $AB^2+CD^2+2AD.BC$

సి) $AB^2+CD^2+2AB.CD$ డి) $BC^2+AD^2+2BC.AD$

3. ట్రెపీజియంలో $P,Q$ సమాంతర భుజాల మధ్య బిందువు అయిన ( )
అసమాన భుజాల మధ్య బిందువులను కలుపు రేఖ

ఎ) $\sqrt{PQ}$ బి) $\dfrac{2PQ}{P+Q}$ సి) $\dfrac{P+Q}{2}$ డి) $\dfrac{1}{2}(P-Q)$

4. $ABCD$ చతుర్భుజంలో $\overline{AB}\parallel\overline{CD}$ మరియు $AB=2.CD$ కర్ణాలు $O$ వద్ద ( )
ఖండించుకున్న $\Delta AOB,\Delta COD$ వైశాల్యాల నిష్పత్తి

ఎ) 1:2 బి) 2:1 సి) 4:1 డి) 1:4

5. $ABCD$ సమాంతర చతుర్భుజంలో $AD=a, DC=2a, DE:EC=1:2, CEFG$ ( )
దీర్ఘ చతురస్రంలో $FE=3AE$ అయిన సమాంతర చతుర్భుజం,
దీర్ఘ చతురస్ర వైశాల్యాల నిష్పత్తి




ఎ) 1:1 బి) 1:2

సి) $\dfrac{a^2}{5}$ :1 డి) 2:1

6. $ABCD$ రాంబస్‌లో '$P$' అనునది 4 భుజాలకు సమాన దూరంలో ( )
ఉండు బిందువు అయిన '$P$' విలువ

ఎ) 4 బి) 2 సి) 1 డి) 0

7. $ABCD$ దీర్ఘచతురస్రంలో $E,F$ లు $BC,AD$ ల మధ్యబిందువులు $G$ ( )
అనునది $EF$ పై బిందువు అయిన $\Delta GAB=$

ఎ) $\frac{1}{6}(rect.ABCD)$ బి) $\frac{1}{4}(rect.ABCD)$ సి) $\frac{1}{3}(rect.ABCD)$ డి) $\frac{1}{2}(rect.ABCD)$

8. ఒక రాంబస్ చతురస్రం ఒకే భూమి కల్గి ఉన్న చతురస్రం, రాంబస్ ( )
వైశాల్యాల నిష్పత్తి

ఎ) $\frac{1}{4}$ కి సమానం బి) $\frac{1}{2}$ కి సమానం సి) 1కి సమానం డి) 1కన్నా ఎక్కువ

9. $ABCD$ చతుర్భుజంలో $BA, DC$ లు పొడిగించవలెను. అయిన క్రింది వానిలో ఏది నిజం ( )




ఎ) $2x^0 + y^0 = a^0 + b^0$ బి) $x^0 + \frac{1}{2}y^0 = \frac{a^0 + b^0}{2}$

సి) $x^0 + y^0 = a^0 + b^0$ డి) $x^0 + a^0 = y^0 + b^0$

10. $ABCD$ చతురస్రంలో $\angle C, \angle D$ కోణ సమద్విఖండన రేఖలు $E$ వద్ద ఖండించుకున్న క్రింది వానిలో సరి అయినది ( )




ఎ) $\angle A + \angle B = \angle CED$ బి) $\angle A + \angle B = 2\angle CED$

సి) $\angle A + \angle B = 3\angle CED$ డి) ఏదీకాదు

11. ప్రక్కపటంలో $PQRS$ చతురస్రం, $\angle ABC = 90^0$, $AQ = BR = SC$ అయిన ( )

1) $QB = RC$ 2) $AB = BC$ 3) $\angle BAC = 45^0$ 4) $AC = PS$




ఎ) 1 మరియు 4 సరియైనవి

బి) 1, 2 మరియు 3

సి) 2,3 మరియు 4 సరియైనవి

డి) అన్ని సరైనవి

12. $ABCD$ చతురస్రంలో $DX$ రేఖ $BC$ని $X$ – వద్ద ఖండిస్తుంది మరియు $\angle COD = 105^0, \angle OXC = x^0$ అయిన $x$ ( )







ఎ) $40^0$ బి) $60^0$

సి) $80^0$ డి) $85^0$

13. $ABCD$ సమాంతర చతుర్భుజంలో $\angle A, \angle B$ ల కోణ సమద్విఖండన రేఖలు $P$ వద్ద ఖండించుకున్న $\underline{|APB}$ ( )

ఎ) $90^0$ బి) $60^0$ సి) $120^0$ డి) సరియైనది కాదు

14. $ABCD$ ఒక చతురస్రం $BC$ పై ఒక బిందువు $P$, $\overline{AB}$ పై బిందువు $Q$ను కలవు. $AP = DQ$ మరియు $\overline{AP}$ అనునది $\overline{DQ}$ ని $R$ వద్ద ఖండించిన $\angle DRP$ ( )

ఎ) $60^0$ బి) $120^0$ సి) $90^0$ డి) కనుగొనలేము

15. $ABCD$ రాంబస్‌లో క్రింది నియమం ఏది ఉండును. ( )

ఎ) $AC^2 + BD^2 = 4AB^2$ బి) $AC^2 + BD^2 = AB^2$

సి) $AC^2 + BD^2 = 2AB^2$ డి) $2\left(AC^2 + BD^2\right) = 3AB^2$

16. $ABCD$ ట్రెపీజియంలో $BC \parallel AD, AO = 3x-1, OC = 5x-3, BO = 2x+1, OD = 6x-5$ ( )
అయిన $x$ ఎంత ? ( )

ఎ) 1 బి) 2 సి) 3 డి) 4

17 . $ABCD$ సమాంతర చతుర్భుజంలో $E, F$ లు $\Delta ABD, \Delta ABCD$ ల ( )
గురుత్వకేంద్రాలు అయిన $EF = \cdots\cdots\cdots$




ఎ) $AE$ బి) $BE$

సి) $CE$ డి) $DE$

18. $ABCD$ రాంబస్ అయిన $AB^2 + BC^2 + CD^2 + AD^2 = .....$ ( )

ఎ) $AD^2 + BC^2$ బి) $AO^2 + OC^2$ సి) $AC^2 + BD^2$ డి) $\left(AO^2 + OB^2\right)$

# చతుర్భుజాలు - KEY

## LEVEL - 1

| | |
|---|---|
| 1 | A |
| 2 | D |
| 3 | C |
| 4 | B |
| 5 | C |
| 6 | D |
| 7 | C |
| 8 | B |
| 9 | D |
| 10 | A |
| 11 | B |
| 12 | A |
| 13 | C |
| 14 | D |
| 15 | A |
| 16 | C |
| 17 | C |
| 18 | B |
| 19 | C |
| 20 | C |
| 21 | B |
| 22 | B |
| 23 | D |
| 24 | B |
| 25 | A |
| 26 | B |
| 27 | C |
| 28 | B |
| 29 | B |
| 30 | D |
| 31 | C |
| 32 | A |
| 33 | C |
| 34 | C |
| 35 | B |
| 36 | A |
| 37 | C |
| 38 | D |
| 39 | A |
| 40 | B |
| 41 | D |
| 42 | C |
| 43 | B |
| 44 | A |
| 45 | B |

## LEVEL - 2

| | |
|---|---|
| 1 | A |
| 2 | C |
| 3 | C |
| 4 | D |
| 5 | B |
| 6 | D |
| 7 | D |
| 8 | D |
| 9 | B |
| 10 | A |
| 11 | C |
| 12 | A |
| 13 | B |
| 14 | D |
| 15 | B |
| 16 | C |
| 17 | A |
| 18 | A |
| 19 | B |
| 20 | C |
| 21 | D |
| 22 | B |
| 23 | A |
| 24 | C |
| 25 | A |
| 26 | B |
| 27 | C |
| 28 | A |
| 29 | B |
| 30 | D |
| 31 | A |
| 32 | D |
| 33 | B |
| 34 | C |
| 35 | A |
| 36 | D |
| 37 | C |
| 38 | A |
| 39 | B |
| 40 | C |

| | |
|---|---|
| 41 | D |
| 42 | B |
| 43 | A |
| 44 | C |
| 45 | A |
| 46 | B |
| 47 | C |
| 48 | A |
| 49 | B |
| 50 | D |
| 51 | A |
| 52 | D |
| 53 | B |
| 54 | C |
| 55 | A |
| 56 | D |
| 57 | C |
| 58 | A |
| 59 | B |
| | |

## LEVEL - 3

| | |
|---|---|
| 1 | D |
| 2 | A |
| 3 | C |
| 4 | C |
| 5 | B |
| 6 | C |
| 7 | B |
| 8 | C |
| 9 | C |
| 10 | B |
| 11 | D |
| 12 | B |
| 13 | A |
| 14 | C |
| 15 | A |
| 16 | B |
| 17 | D |
| 18 | C |